క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ

కురుపాం: స్థానిక ధూళికేశ్వరస్వామి ఆలయ ఆవరణలో నాయీ బ్రాహ్మణ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు చీపురుపల్లి గౌరీశ్వరరావు చేతులమీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎ.లక్ష్మణరావు, ఎం.గణపతి, ఎ.చిన్నారావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అందించే సీఎం కావాలి

• వైఎస్సార్‌సీపీ నాయకులు



లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకుంటున్న సచివాలయ సిబ్బంది, వలంటీర్లు

భామిని: పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే సీఎం అవసరమని బాలేరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని కోరారు. గ్రామంలో శుక్రవారం కులగణన చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కోఆర్డినేటర్ కొత్తకోట చంద్రశేఖర్, సర్పంచ్ జామి ప్రభాకర్, దామోధర కంఠయ్య, కొత్తకోట ఆంజనేయులు, కొత్తకోట వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు



భామినిలో గ్రామపెద్దలతో మాట్లాడుతున్న బత్తిలి ఎస్సై చిట్టిపోలు ప్రసాద్

భామిని: అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకూడదని, ఎవరైనా పాల్పడితే పెద్దలు తమకు సమాచారం ఇవ్వాలని బత్తిలి ఎస్సై చిట్టిపోలు ప్రసాద్ అన్నారు. భామిని, పసుకుడి, సింగిడి గ్రామాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న చిన్న వివాదాలను పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం ఏర్పరచుకోవాలన్నారు.

సకాలంలో కులగణన పూర్తి చేయాలి



ఉల్లిబద్రలో కులగణన సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది

గరుగుబిల్లి: కులగణనను సకాలంలో పూర్తి చేయాలని ఈవోపీఆర్‌డీ ఎల్.గోపాలరావు సూచించారు. మండలంలోని ఉల్లిభద్ర గ్రామంలో నిర్వహిస్తున్న కులగణన సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేకు వస్తున్న సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సర్వే ద్వారా ఆర్థికంగా వెనకబడిన వారికి మరిన్ని సంక్షేమ పథకాలు అందజేసి, తద్వారా సమాజ సమతుల్యతకు ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

పాలకొండ రూరల్: మండలంలోని టీకే రాజపురంలో జరుగుతున్న కులగణన సర్వేను ఎంపీడీఓ డి.త్రినాథులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు సూచనలు చేశారు.

క్రీడాకారులకు సన్మానం



క్రీడాకారులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

కురుపాం: ఆడుదాం ఆంధ్రా కబడ్డీ పోటీల్లో నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన మండలంలోని మొండెంఖల్ గ్రామ క్రీడాకారులను గ్రామంలో శుక్రవారం సన్మానించారు. సర్పంచ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఇంటికుప్పల గౌరీశంకరరావు, ఎంపీటీసీ గుడారి విద్యారాణి ఆధ్వర్యంలో జట్టు సభ్యులకు దుశ్శాలువాలతో సత్కరించి, జిల్లా స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి, గ్రామానికి, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటనాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.



గరుగుబిల్లి: ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో పైడితల్లి



పాలకొండ: జెండా ఎగురవేసిన ఆర్డీఓ లావణ్య



గరుగుబిల్లి: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



సీతంపేట: జెండాను ఆవిష్కరిస్తున్న పీఓ కల్పనాకుమారి



పాలకొండ: సబ్ కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి విజయరాజ్‌కుమార్

ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది రాజ్యాంగం



గుమ్మలక్ష్మీపురం: మండల స్థాయి ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేసిన ఎంపీపీ దీనమయ్య తదితరులు



కురుపాం: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రమేష్‌కుమార్



వీరఘట్టం: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ, తదితరులు

వాడవాడలా గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున ఈ ఉత్సవాలు ఏటా నిర్వహిస్తుండడం గమనార్హం. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులంతా జాతీయ జెండా ఆవిష్కరించి, రాజ్యాంగం ఆవశ్యకతను వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది రాజ్యాంగమని, దీని ద్వారానే దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, అభివృద్ధి సాధ్యమన్నారు. ఇంతటి మహోన్నతమైన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పౌరులందరిపైనా ఉందన్నారు.

–సాక్షి నెట్‌వర్క్.



జియ్యమ్మవలస: బిత్రపాడు పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు



కొమరాడ: తహసీల్దార్ కార్యాలయంలో త్రివర్ణ పతాకం ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ భుజంగరావు



పాలకొండ రూరల్: చిన్నమంగళాపురంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అంబేడ్కర్ యూత్ కమిటీ సభ్యులు



భామిని: చిన్నారులకు మిఠాయిలు పంచుతున్న వైస్ ఎంపీపీ ధర్మారావు, తదితరులు

వైఎస్సార్‌సీపీలో నూతన నియామకాలు

పార్వతీపురం టౌన్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ సంస్థాగతంగా నూతన నియామకాలు చేపడుతోంది. ఇందులో భాగంగా పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా క్రిస్టియన్ మైనారిటీ, మహిళా, దివ్యాంగుల, వైఎస్సార్ సేవాదల్ విభాగ కమిటీలను నియమించింది.

జిల్లా క్రిస్టియన్ మైనారిటీ విభాగం

అధ్యక్షుడు: పి.మత్రాపు శ్రీనివాసరావు(స్టీవెన్) పార్వతీపురం

ఉపాధ్యక్షులు: ఎస్ మనోహర్ పౌలు (పార్వతీపురం), ఎస్.వరప్రసాద్ (కురపాం)

జనరల్ సెక్రటరీలు: అలజంగి సుందర్రావు (పార్వతీపురం), సీహెచ్ గురుమూర్తి (సాలూరు), ఎస్‌వైఆర్ రాజకుమార్ (పాలకొండ) వి.సత్యం (కురుపాం)

సెక్రటరీలు: వి.మాధవ, ఎస్.సామ్యూల్‌రాజు (పార్వతీపురం), గొట్టాపు రామకృష్ణ, గుడివాడ సూర్యనారాయణ (సాలూరు), బి.సూర్యప్రకాష్, దుంగ డేవిడ్ (పాలకొండ), ఆర్.త్రినాథస్వామి, బి ప్రభాకర్ (కురుపాం)

జాయింట్ సెక్రటరీలు కర్రి నాగేశ్వరరావు, సీహెచ్ రవి (పార్వతీపురం), బి. డేవిడ్ రాజు, గొట్టాపు నవీన్ (సాలూరు), ఒ.సామ్యూల్, కె.భూషణరావు, (పాలకొండ), ఎం శ్రీరాములనాయుడు, బి. సింహాచలం (కురుపాం)

జిల్లా మహిళా విభాగ కమిటీ

అధ్యక్షురాలు: రెడ్డి పద్మావతి (సాలూరు)

ఉపాధ్యక్షులు: బలివాడ ఉమ (కురుపాం), గండి భాగ్యవతి (పార్వతీపురం)

జనరల్ సెక్రటరీలు:సమల లలిత (పార్వతీపురం), బవిరెడ్డి గౌతమి (సాలూరు), కుడంగి సరస్వతి (పాలకొండ), గుళ్ల అన్నపూర్ణమ్మ (కురుపాం)

సెక్రటరీలు: చెందాన భవాని, దాసరి నాగరత్నం (పార్వతీపురం) కె.పుష్ప, టి.మోహిని (సాలూరు), ఎస్.సుహాసిని, కె. వెంకటమ్మ (పాలకొండ), ఎం .అశ్విని, జి.విద్యారాణి (కురుపాం)

జాయింట్ సెక్రటరీలు: పి.లక్ష్మి, (పార్వతీపురం), డి.రామలక్ష్మి, కె.భవాని, ఎన్.గిరిజ (సాలూరు), ఎం.ఉషారాణి, ఎం.కళ్యాణి (పాలకొండ), ఎన్.హైమావతి, ఎన్.సుశీల(కురుపాం)

జిల్లా దివ్యాంగుల విభాగ కమిటీ

అధ్యక్షుడు: ఎం ప్రసాద్ (పాలకొండ)

జనరల్ సెక్రటరీలు: జి.సంతోష్ (పాలకొండ) ఎ.వెంకట నాయుడు (కురుపాం)

సెక్రటరీలు: ఎన్.ప్రకాశం, ఎస్.జనార్దనరావు (పాలకొండ), ఎం.ప్రసాద్, ఎ.నాగమణి (కురుపాం)

జాయింట్ సెక్రటరీలు: వై.చక్రవర్తి, బి.రాజ్‌కుమార్ (పాలకొండ), వి.పోలయ్య, వి.అనురాధ (కురుపాం)

జిల్లా యువజన విభాగం కమిటీ

అధ్యక్షుడు: డా.రంగుముద్రి శివనరేంద్రనాయుడు (పార్వతీపురం)

ఉపాధ్యక్షులు: జె. దిలీప్ (పార్వతీపురం)

జనరల్ సెక్రటరీలు:బి. జగన్ (పార్వతీపురం), కె.చంటి (పాలకొండ), ఆర్.సత్తిబాబు (కురుపాం)

సెక్రటరీలు: వి.కళ్యాణ్, ఎస్.అవినాస్ అంబేడ్కర్, ఆర్.రమేష్‌రావు (పార్వతీపురం), ఎం.జగదీశ్వరావు (పాలకొండ), బి. కేశవ, జి.సుధ (కురుపాం)

జాయింట్ సెక్రటరీలు: సీహెచ్.సంతోష్‌కుమార్, కె.నారాయణరావు (పార్వతీపురం), ఎస్.రామారావు (సాలూరు), సీహెచ్ మల్లినాయుడు, టి.ధనుంజయరావు (కురుపాం)

జిల్లా వైఎస్సార్ సేవాదల్

అధ్యక్షుడు: ఎస్.రామకృష్ణ (సాలూరు)

జనరల్ సెక్రటరీలు: కె.వెంకటరావు (పార్వతీపురం), జి.వి.శ్రీను (కురుపాం), యు.జగన్మోహన్‌రావు (పాలకొండ)

సెక్రటరీలు: జి.రమేష్, పి.కామేష్ (పార్వతీపురం) బి.స్వామయ్య, ఎల్.చంద్రమౌళీశ్వరరావు (పాలకొండ), ఎం. శంకరరావు, ఎ.ఈశ్వరరావు (కురుపాం)

జాయింట్ సెక్రటరీలు: సీహెచ్ శ్రీనివాసరావు, జి.భాస్కరరావు (పార్వతీపురం), ఎన్.కృష్ణారావు, జి.సింహాచలం (కురుపాం), ఎం.ప్రభుకుమార్‌రాజు, డి.రమేష్‌బాబు (పాలలకొండ).

కల్లుగీత కార్మికులకు ఉద్యోగాలు కల్పించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర శ్రీ శయన కార్పొరేషన్ చైర్మన్ డీపీ దేవ్

వీరఘట్టం: కల్లుగీత కార్మికులకు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర శ్రీ శయన కార్పొరేషన్ చైర్మన్ డీపీ దేవ్ కోరారు. మండల కేంద్రంలో శ్రీశయన సంఘ సభ్యులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కల్లుగీత కార్మికులుగా ఉన్న శ్రీ శయన సంఘ సభ్యులు ఆర్థికంగా బాగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వైఎస్సార్ చేయూత, చేదోడు పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో శ్రీ శయన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోడ అప్పారావు, ప్రతినిధులు గుజ్జల శాంతమూర్తి, డి.కన్న మాస్టర్, పూతి దుర్గారావు, పూతి రామ్మూర్తి, మెండి తవుడు, పూతి శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధికి పెద్దపీట

• ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి



మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి

సీతంపేట: ఐటీడీఏ ద్వారా గిరిజనాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని పీఓ కల్పనాకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏలో నిర్వహించిన 75వ గణతంత్ర వేడుకల్లో ఆమె మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పిస్తున్నామన్నారు. ఇటీవల పీఎం జన్‌మన్ పథకంలో భాగంగా పీవీటీజీ కుటుంబాల సర్వే జరిగిందని చెప్పారు. ఆయా కుటుంబాలకు మంచినీటి సదుపాయాలు, రహదారులు, విద్యుత్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీఓ రోషిరెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ ఈఈ సింహాచలం, డీడీ అన్నదొర, డిప్యూటీ ఈఓ లిల్లీరాణి, ఐటీడీఏ స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకాబ్ దయానంద్, ఏఎంఓ కోటిబాబు, ఏటీడబ్ల్యూఓ మంగవేణి, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం



ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి పక్కనే పార్టీ జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు

జియ్యమ్మవలస: మండలంలోని కుదమ గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని, అన్నదాతలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతోనే గ్రామ గ్రామాన ఆర్‌బీకే(రైతు భరోసా కేంద్రం)లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పంట విక్రయాలు ఆర్‌బీకేల ద్వారా సకాలంలో జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌బూత్‌ల పరిశీలన

భామిని: మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ నీలాపు అప్పారావు, డీటీ నిమ్మల శేఖరం, ఎంఈఓలు ఎ. శ్రీనివాస్, వి.భాస్కరరావులు శుక్రవారం పరిశీలించారు. బురుజోల, బొడ్డగూడ గ్రామాల్లోని బూత్‌లను పరిశీలించి, మౌలిక వసతుల ఏర్పాటుపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మడపాన కేశవ, కార్యదర్శులు, డబ్ల్యూపీసీలు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు



సాయిచరణ్, వైద్యాధికారి, మర్రిపాడు



దాసరికృష్ణ, మేనేజర్, జీసీసీ



కిరణ్‌కుమార్, పీఆర్ ఏఈ



బి.రంజిత్, పీఆర్‌ఏ



పి.కోటిబాబు, ఎఎంఓ



అనంతరావు, వైకేపీ సీసీ



బి.సత్యారావు



చిన్నబాబు, అకౌంటెంట్



గొర్లె నరసింహులు, జీసీసీ మేనేజర్



బాబురావు, ఏపీవో ఎన్‌ఆర్‌ఈజీఎస్



ఆర్.ధర్మారావు, గోదాం సూపరింటెండెంట్



బి.నిరోషా, ఫిజియోథెరపిస్ట్



ఐటీడీఏ పీఓ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డిప్యూటీ ఈఓ లిల్లీరాణి

సీతంపేట: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఉన్నతాధికారులు ప్రశంసాపత్రాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏకు చెందిన 92 మంది ఉద్యోగులకు పీఓ కల్పనాకుమారి శుక్రవారం ప్రశంసాపత్రాలు అందజేస్తూ అభినందించారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న ఉద్యోగులు వీరే..

ఐటీడీఏ కార్యాలయంలో...

ఎ.నాగరాజు, బి.రంజిత్, టి.శ్రీధర్, కె.దుర్గారావు

హార్టికల్చర్

బి.సత్యారావు, అమరేశ్వరి, శంకర్‌దాస్, టి.బాలరాజు, ఎన్.జయశ్రీ, వి.షణ్ముకరావు.

• **విద్యాశాఖ..**

ఎ.లిల్లీరాణి, కె.చిట్టిబాబు, చంద్రశేఖరరావు, పి.కోటిబాబు, సీహెచ్.చిరంజీవులు, పి.రాజేష్, కుమార్.

• **మెడికల్ డిపార్ట్‌మెంట్..**

ఎస్.సాయిచరణ్, బి.నిరోషా, షకీన, ఎ.రూపావతి, రజిని, ఎస్.రవణమ్మ, గ్రీష్మ, పి.నిర్మల, తబస్సుం, ధనలక్ష్మి, తవిటయ్య, ప్రసాద్, డీఎన్.ఆచారి, ఎస్.శ్రీనివాసరావు.

• **వైకేపీ..**

ఎ.లలిత, కె.అనంతరావు, శివకృష్ణ, టి.కిషోర్, ఎస్.సూరమ్మ, అరుణజ్యోతి.

• **ఎన్‌ఆర్‌ఈజీఎస్..**

ఆర్.బాబురావు, సత్యంనాయుడు, పి.త్రినాథరావు, ఎస్.సీతారాం.

• **వ్యవసాయశాఖ..**

రాజ్‌గోపాల్, నిహారిక, నవీన్‌కుమార్, కె.రత్నకుమారి, మేరి జాన్స్.

• **జీసీసీలో...**

దాసరి కృష్ణ, గొర్లె నరసింహులు, చిన్నబాబు, ఆర్.ధర్మారావు.

• **ఐసీడీఎస్‌లో..**

శాంతిభవాని, వంశీలత, జి.అనురాధ, డి.సుజాత, బి.సూర్యకుమారి, బి.సంతోష్ కుమార్.

• **ట్రాన్స్‌కో..**

జి.రాజేష్, వి.రాజారావు, డి.నరసింహులు, కె.శ్రీనివాసరావు, పి.ఎర్రయ్య, రాజేష్.

• **ఇంజినీరింగ్..**

పి.కిరణ్‌కుమార్, వి.గంగాధర్, ప్రవళిక, బి.మధన్‌మోహన్ వంశీకృష్ణ, ప్రదసాయి, సూర్యప్రకాష్, బి.దుర్గాప్రసాద్, పి.కృష్ణారావు, ఎం.సంతోష్‌కుమార్, వై.ప్రియదర్శిని, భానుచందర్.

• **హౌసింగ్..**

కె.రమేష్, కె.మాధవరావు, ఎస్.రోహిణి, కె.సుధాకర్, ఆదిలక్ష్మి.

• **పశుసంవర్ధకశాఖ..**

కె.భాస్కరరావు, కె.కన్నారావు, కవిత, చంటిబాబు, గోపాలు.

• **రెవెన్యూ..**

బి.శ్రీనివాసరావు, సంతోష్‌కుమార్, అర్జున్‌కుమార్ పాత్రో, టి.రాంబాబు.

• **స్కిల్ డెవలప్‌మెంట్**

ఎన్.మనోజ్‌కుమార్, టి.రాంబాబు